విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

మంగళవారం 01 ఏప్రిల్ 2025 — 8 పేజీలు

ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు

- లక్ష్యం దిశగా కూటమి ప్రభుత్వం
- అభివృద్ధికి ముందుకొస్తున్న 'రిలయన్స్'
- రాష్ట్రవ్యాప్తంగా 500 ప్లాంట్ల ఏర్పాటు
- నిరుపయోగంగా ఉన్న భూములను వినియోగంలోకి
- జిల్లాలో పెరగనున్న ఉపాధి అవకాశాలు
- మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడి

విశాలాంధ్ర-పిసిపల్లి : రానున్న ఈ ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. పిసిపల్లి మండలంలోని దివాకర్లపల్లిలో ఈనెల 2న రిలయన్స్ సిబిసి ప్లాంట్ శంకుస్థాపన ఏర్పాట్లను స్థానిక శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుమల అశోక్‌రెడ్డి జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణతో కలిసి పరిశీలించారు. ముందుగా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణతో కలిసి జిల్లా అధికారులు మండల అధికారులతో శంకుస్థాపన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం అధికారులకు పలు సూచనలు సలహాలు తెలియజేశారు. అనంతరం మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ఉద్యోగాల కల్పన నిరుపయోగ భూములను ఉపయోగంలోకి తీసుకురావటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారని దానికి అనుగుణంగా లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకోవడంతో రాష్ట్రవ్యాప్తంగా 500 ప్లాంట్ల ఏర్పాటుకు రిలయన్స్ సంస్థ ముందుకు వచ్చిందని అందులో భాగంగా రాష్ట్రంలోని మొట్టమొదటిగా ప్రకాశం జిల్లాలోని కనిగిరి నియోజకవర్గం పిసిపల్లి మండలంలోని దివాకర్ పురం సమీపంలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు అందులో భాగంగా ఈ నెల 02న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రిలయన్స్ అధినేత తనయుడు అనంత అంబానీ శంకుస్థాపన చేస్తారని తెలియజేశారు. నిరుపయోగంలో ఉన్న భూములను సైతం వినియోగంలోకి తీసుకువచ్చి ఉపాధి అవకాశాలు మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. త్వరలోనే మార్కాపురం గిద్దలూరు దర్శి నియోజకవర్గాల్లో సిబిజి యూనిట్లు ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ప్రభుత్వ భూమిని రిలయన్స్ సంస్థకు 5000 ఎకరాలు కేటాయించినట్లు ప్రభుత్వ భూమికి ఎకరాకు రూ.16 వేలు, ప్రైవేటు భూమికి రూ.31వేలు కౌలు చెల్లించటం జరుగుతుందని తెలియజేశారు. రైతులు తమ భూములను కౌలుకు ఇచ్చుకోవచ్చని లేకపోతే రైతులే గడ్డిని పండించి ప్లాంటుకు వినియోగించుకోవచ్చునని నిరుపయోగంలో ఉన్న భూములు సైతం ఉపయోగములకు తెచ్చేందుకు ఈ ప్లాంట్ దోహదపడుతుందన్నారు. ఈ పారిశ్రామిక పెట్టుబడులతో గ్రామీణ ప్రాంతాలతో పాటు జిల్లాలో జీవన ఉపాధి అవకాశాలు పెరగటంతో పాటు వలసలు తగ్గుతాయని ఆకాంక్షించారు. జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ మాట్లాడుతూ ఈనెల 2న శంకుస్థాపన ఏర్పాట్లను పూర్తిచేసినట్లు జిల్లాస్థాయి మండల స్థాయి అధికారులు ఆర్గనైజింగ్ వారితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేసినట్లు తెలియజేశారు. ప్రతినిధులు కానీ ఎటువంటి సభ ప్రాంగణానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మంచినీళ్లు ఆహారం సౌకర్యాలు ఏర్పాట్లలో నిర్లక్ష్యం వహించకూడదని తెలియజేశారు. హెలిప్యాడ్ నిర్మాణం సభా ప్రాణానికి చేరుకునేందుకు రోడ్ల నిర్మాణం పూర్తి చేయటం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశంలో ఏపీ గ్రీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా మొట్టమొదటిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గంలోని పిసిపల్లి మండలం దివాకరపురం గ్రామంలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని తెలియజేశారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెంట గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ కుమార్ రెడ్డి స్థానిక శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ ఆర్డిఓ కేస వర్ధన్ రెడ్డి జిల్లా అధికారులు మండల అధికారులు ఉన్నారు.

'ఫ్యాప్టో' నిరసన విజయవంతం చేయండి

జిల్లా అధ్యక్షులు ఎర్రయ్య పిలుపు

విశాలాంధ్ర-ఒంగోలు :12వ పిఆర్‌సిని వెంటనే అమలు చేయాలని, 30శాతం ఐఆర్ మంజూరు చేయాలని, సిపిఎస్, జిపిఎస్‌లను రద్దు చేసి వాటి స్థానంలో పాత ఫించన్ విధానాన్ని అమలు చేయాలని, కారుణ్య నియామకాలను వెంటనే చేపట్టాలని, 2003 డిఎస్సీ వారికి పాత ఫించన్ స్కీం వర్తింప చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 2వ తేదీన కలెక్టరేట్ వద్ద ఫ్యాప్టో ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన కార్యక్రమంలతో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఫ్యాప్టో జిల్లా అధ్యక్షులు కె.ఎర్రయ్య పిలుపునిచ్చారు. రాష్ట్ర ఫ్యాప్టో కమిటీ పిలుపు మేరకు సోమవారం ఆన్‌లైన్‌లో ఫ్యాప్టో జిల్లా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి జిల్లా ఫ్యాప్టో జనరల్ సెక్రటరీ ఎస్ఎండీ రఫీ కన్వీనర్‌గా వ్యవహరించారు.ఈ సమావేశంలో ఫ్యాప్టో కార్యవర్గ సభ్యులు వి మాధవరావు (బిటిఏ), డి జయ రావు(ఎస్‌టి,ఎస్‌సి, యుఎస్), జి ఎమ్ డి సనావుల్లా (ఆర్‌యుటిఏ), ఎస్.కె అబ్దుల్ హై (యుటిఎఫ్) వి జనార్దన్ రెడ్డి (ఏపిటిఎఫ్ 257) బి వెంకట్రావు (ఏపిటిఎఫ్ 1938) వై వెంకట్రావు (హెచ్ఎంఏ) సభ్యులు ఎస్ రవి, డి శ్రీనివాసులు, మర్రి శ్రీనివాసులు, పర్రె వెంకట్రావు, బి అశోక్ కుమార్, చల్లా శ్రీనివాసులు, ఎస్కే అన్వర్ భాష పాల్గొన్నారు.

'పేదల సేవలో పింఛన్'కు

నేడు చంద్రబాబు రాక

ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు

విశాలాంధ్ర - బాపట్ల : పేదల సేవలో పింఛన్ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు బాపట్ల జిల్లా రానున్నారని రాష్ట్ర సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖ మంత్రి జిల్లా ఇంచార్జ్ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా సోమవారం చిన్నగంజాం మండలం కొత్తగొల్లపాలెం గ్రామంలో ఏర్పాట్లను రాష్ట్ర సమాచార పౌర సంబంధాల, గృహ నిర్మాణశాఖ మంత్రి గొలుసుపార్థసారథి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ప్రభుత్వం బాధ్యతతో పంపిణీ చేస్తుందన్నారు. రాష్ట్రంలో 64లక్షల పెన్షన్లను ప్రతినెల 1వ తేదీన ప్రభుత్వ ఉద్యోగులు బాధ్యతతో పంపిణీ చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు రూ.3వేల నుంచి4వేలకు ప్రభుత్వ వచ్చిన నెలలోనే పెంచడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం పేదల పెన్షన్లు రూ.వెయ్యి రూపాయలు పెంచడానికి 5 సంవత్సరాలు పట్టిందని ఆయన సందర్భంగా అన్నారు. రాష్ట్రంలో ప్రతి వ్యక్తి తలసరి ఆదాయం పెంచడానికి ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారన్నారు. ప్రతి ఇంటిలో ఒక వ్యాపారవేత్తను తయారు చేయడానికి ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారన్నారు. గత ప్రభుత్వం అప్పులు చేసినప్పటికీ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి సంక్షేమ సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామని ఆయన చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు, చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం కొండయ్య, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, జిల్లా ఎస్పీ తుషార్ డూడి, జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ పాల్గొన్నారు.

10న ఒంగోలు అగ్రహారం భూముల పరిశీలన

- రానున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ
- ఇంటి స్థలం పొందిన లబ్ధిదారులందరూ పాల్గొనాలి
- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ పిలుపు

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు నగరంలో ఇళ్లు లేని పేదలకు గత జగన్ ప్రభుత్వం ఇళ్ళ స్థలాలు పంపిణీ చేసిన అగ్రహారం భూములను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ఏప్రిల్ 10వ తేదీ ఉదయం 10గంటలకు పరిశీలిస్తారని జిల్లా కార్యదర్శి ఎంఎల్.నారాయణ తెలిపారు. ఒంగోలు నియోజకవర్గ సమావేశం నగర కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన స్థానిక మల్లయ్య లింగంభవన్‌లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని నారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో రూ.300కోట్ల ప్రభుత్వ ధనాన్ని ఖర్చుపెట్టి 430ఎకరాల భూమిని అగ్రహారం, చెరుకుంపాలెం వద్దకొనుగోలుచేసి లేఔట్ వేసి షుమారు 22వేలమంది లబ్ధిదారులకు ఒక్క సెంటు చొప్పున పట్టాలను అత్తహసంగా పంపిణీ చేశారు. ప్రస్తుతం అధికారంలోఉన్న కూటమి ప్రభుత్వంఅందులో ఎక్కువమంది అనర్హులు ఉన్నారనే సాకుతో మొత్తం పట్టాలను రద్దుచేసి కొట్టజాబితాను తయారు చేస్తామని ప్రకటించడం సరైనదికాదు అన్నారు. ఈ ప్రభుత్వం పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు ఇచ్చి ఇంటి నిర్మాణానికి 4లక్షలు ఇస్తామని అని ఎన్నికలముందు, తర్వాత హామీ ఇచ్చినవిషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వెంటనే లేఔటను మార్చి 2సెంట్లు లబ్ధిదారులకు స్వాధీనం చేయాలని నారాయణ డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్ తో రామకృష్ణ చర్చిస్తారని తెలిపారు. ఒంగోలు నగరంలో పట్టాలు పొందిన 22వేల మంది లబ్ధిదారులు పట్టా జిరాక్స్‌తో ఈ కార్యక్రమంలో పాల్గొనాలని లబ్ధిదారులకు నారాయణ పిలుపు నిచ్చారు. సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.వెంకట్రావు మాట్లాడుతూ పార్టీ శాఖ, మండల, నియోజకవర్గం, జిల్లా మహసభలు పూర్తి చేసుకొని ఆగస్ట్ నెలలో ఒంగోలులో జరగనున్న సీపీఐ రాష్ట్ర మహాసభలకు సిద్ధంకావాలని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ నియోజకవర్గ కార్యదర్శి ఆర్.రామకృష్ణ, జిల్లా కార్యవర్గం సభ్యురాలు యం.విజయ, ఒంగోలు రూరల్ మండల కార్యదర్శి గద్దల రవి ఒంగోలు నగర సహాయ కార్యదర్శి శ్రీరామ శ్రీనివాస్, పి.రాంబాబు, సి.హెచ్.వెంకటేశ్వర్లు, రమేష్, నరసింహ, కారుమూడి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ముస్లింల సంక్షేమానికి అండగా ఉంటా

బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-దర్శి: దర్శి నియోజకవర్గంలోని ముస్లిం సంక్షేమానికి ప్రార్థనస్థలాల అభివృద్ధికి తన వంతు సహాయం చేస్తానని దర్శి నియోజకవర్గ సభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అన్నారు. రంజాన్ సందర్భంగా దర్శి కురిచేడు రోడ్‌లోని ఈద్గా వద్ద నమాజ్ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూచేపల్లి పాల్గొని ప్రార్థనలు చేశారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ ముస్లీంల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాను అని అన్నారు. ముస్లింల అభివృద్ధికి మా సొంత ట్రస్టు బూచేపల్లి వెంకాయమ్మ సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్టు నుండి 5 లక్షల రూపాయల నిధులు కేటాయిస్తాము అని చెప్పడం జరిగింది. ఈద్గా అభివృద్ధికి జిల్లా పరిషత్ నుండి నిధులు కేటాయిస్తామని అన్నారు. పార్టీలో ముస్లింలకు ప్రాధాన్యత కల్పిస్తామని కబరిస్తాన్ ఏర్పాటు సహకారం అందిస్తాము అని తెలియజేశారు. అనంతరం ముస్లిం అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

ఘనంగా కాటమరాజు తిరునాల

పాల్గొన్న ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

విశాలాంధ్ర-పెద్దారవీడు : గుండంచర్ల గ్రామంలో అటవీ ప్రాంతంలో వెలసిన శ్రీ వేనుతల కాటమరాజు గంగాభవాని తిరునాళ్ల మహోత్సవంలో వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ కనిగిరి నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ, వైసీపీ రాష్ట్ర అధికారప్రతినిధి యనమల నాగార్జున యాదవ్ , గుంటూరు జిల్లా యూత్ అధ్యక్షులు కళ్లం హరికృష్ణ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ వేణుతల కాటంరాజు స్వామికి ప్రత్యేక పూజలు చేసి స్వామివారికి కాయ కర్పూరాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం తిరుణాల నేపథ్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ ప్రభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా ఉగాది సందర్భంగా రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏ రాష్ట్రంలో చేయని విధంగా ఆలయాలు అభివృద్ధి చేశామన్నారు. రాష్ట్రంలో యాదవ్ ప్రజలంటే జగనన్నకు ఎంతో ప్రేమ అన్నారు. ప్రతి ఏటా పిల్లాపాపలతో కుటుంబ సమేతంగా ఉగాది పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని మనసారా కోరుకుంటున్నామన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు యాదవుల ప్రజానీకాన్ని ఎక్కడో కూర్చోబెట్టామన్నారు. రాబోయే 2029 ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు శ్రీ వేణుతల కాటంరాజు స్వామి ఆలయాన్ని అద్భుతంగా తీర్చిదిద్దటమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమానికి ఎర్రగొండపాలెం మార్కాపురం గిద్దలూరు నియోజకవర్గాల వైసీపీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

జీవనోపాదుల ప్రణాళిక తయారుపై వీవోఏలకు శిక్షణ

విశాలాంధ్ర-కొండపి : డ్వాక్రా గ్రూపు సభ్యుల ఆర్థిక మరియు జీవనోపాదుల ప్రణాళికలు తయారుపై ఎన్యూమరేటర్‌లకు 3వరోజు శిక్షణ కార్యక్రమం స్థానిక వెలుగు కార్యాలయంలో సోమవారం వెలుగు ఏపీఎం బి గోపీనాథ్ నిర్వహించారు. ఏటీఎం గోపీనాథ్ ఎన్యుమరేటర్లతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన సూచనల మేరకు గ్రామస్థాయిలోని డ్వాక్రా గ్రూపుల్లో ఉన్న స్వయం సహాయక సంఘ సభ్యుల కుటుంబాలకు రాబోవు ఆర్థిక సంవత్సరమైన 2025-26 సంవత్సరానికి ఆర్థిక మరియు జీవనోపాదుల ప్రణాళికలు తయారు చేయాలని ఆయన సూచించారు. శిక్షణ కార్యక్రమానికి కొండేపి, పెదకండ్లకుంట, జార్లపాలెం, కట్ట వారి పాలెం విరిదేపి, మిట్టపాలెం పంచాయతీలలోని పదిమంది వీవోఏలు, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు. సేకరించిన సమాచారాన్ని ప్రభుత్వం నుంచి వచ్చినటువంటి ఆన్ లైన్ యాప్లో నమోదు చేయాలని సూచించారు. ఈ వర్షన్‌లో ఖచ్చితమైన ఆర్థిక లావాదేవీలు నమోదు చేయవలసి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున, గోవిందమ్మ, రామానుజులు, రమణమ్మ, అకౌంటెంట్ కోటేశ్వరమ్మ పాల్గొన్నారు.

ఉగాది పురస్కార అవార్డు గ్రహీత దండేలా కృష్ణకు అభినందనల వెల్లువ

విశాలాంధ్ర-ఒంగోలు : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆత్మీయ ఉగాది పురస్కార అవార్డు గ్రహీత మాల మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండేల కృష్ణను పలువురు అభినందించారు. సినీ డైరెక్టర్ కిరణ్ వై, మాల మహాసభ రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ నూకతోటి కార్తీక్, రాష్ట్ర యువత దారా నవీన్, పొత్తూరి భాను ప్రకాష్, నూకతోటి శ్రీహరి, మామిడి అంజయ్య, కంకణాల హరి, ఏజెన్యూస్ అధినేత సురేంద్ర తదితరులు దండేల కృష్ణకి అభినందనలు తెలియజేశారు. దళిత జాతికి గత 30 సంవత్సరాల నుండి ఎనలేని సేవలు అందిస్తూ నీతిగా నిజాయితీగా తన సొంత డబ్బుతో ఎంతోమందికి సహాయం చేస్తూ సామాజిక కార్యకర్తగా అంబేద్కర్వాదిగా జాతి కోసం అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడిగా తదుపరి అంబేద్కర్ ఆశయ సమాజ్ జాతీయ అధ్యక్షులుగా మరియు మన రాజ్యం పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా ప్రస్తుతం మాల మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్గా ఎన్నో పదవులు అలంకరిస్తూ జాతి కోసం ముఖ్యంగా మాలల కోసం మాలలకు పెన్షన్ ఇప్పించాలని ఉద్దేశంతో గత నెల 16వ తారీఖున ఒంగోల్లో రెండు రాష్ట్రాల స్థాయిలో మాల కలల మహా జాతర కార్యక్రమాన్ని తన సొంత ఖర్చుతో కార్యక్రమాన్ని జరిపి మాలల్లో ఉన్న కళలను బయటకు తీసి మాల కళాకారులకు పెన్షన్ ఇప్పించాలని గొప్ప కార్యక్రమం చేసినటువంటి మొట్టమొదటిగా భారత దేశంలోనే మాల కళాకారులకు పెన్షన్ ఇప్పిచ్చేటువంటి ఉద్యమానికి పునాది చేసినటువంటి మా అన్న ఆత్మీయుడు జాతి కోసం కృషి చేసినటువంటి దండాల కృష్ణ కి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉగాది పురస్కార్ అవార్డు రావడం ఆనందదాయకమనియమని సినీ దర్శకుడు ఈ సందర్భంగా కిరణ్ వై తెలియజేశారు. అదే విధంగా ఈ కార్యక్రమంలో మాల మహాసభ రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ నూకతోటి కార్తీక్ మరియు వారి మిత్ర బృందం పాల్గొన్నారు.

ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ

విశాలాంధ్ర-ఒంగోలు : రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించు కొని శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు 100 పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా అందించడం జరిగిందని శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రముఖ ఎముకలు, కీళ్ల శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ చాపల వంశీకృష్ణ తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చాపల వంశీకృష్ణ మాట్లాడుతూ రంజాన్ పండుగ అనేది దివ్య ఖురాన్ గ్రంథం ఆవిర్భవించిన నెల అని, ఈ నెలలో ముస్లిం సోదర, సోదరీమణులు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు నిర్వహించి, దానధర్మాలు చేస్తుంటారని, రంజాన్ పండుగ మానవాళికి హితాన్ని బోధిస్తుందని, క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ పండుగ అని తెలియజేశారు. ప్రముఖ మెదడు మరియు వెన్నెముక శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ షేక్ వలి బాబు ఆధ్వర్యంలో న్యూరాలజీ మరియు న్యూరో సర్జరీ వైద్య సేవలు ప్రారంభిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ మహబూబ్ మాట్లాడుతూ చాపల వంశీకృష్ణ 100 పేద ముస్లిం కుటుంబాలకు బియ్యం, పప్పు దినుసులు, గోధుమపిండి, నూనె, మసాలా దినుసులు వంటి నిత్యావసర సరుకులతో కూడిన 15 రకాల వస్తువుల రంజాన్ తోఫాను అందించడం ఎంతో సంతోషంగా ఉంది అని, మానవతా విలువలతో కూడిన మంచి వ్యక్తిత్వం కలిగిన డాక్టర్ అన్నారు. ఎంతోమంది విద్యార్థులకు విద్యనందిస్తూ ,పేద ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందిస్తున్నారని ప్రముఖ సినీ నటులు మస్తాన్ రావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ముస్లిం హక్కుల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్, సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ సెక్రెటరీ సర్దార్ భాషా, ప్రకాశం జిల్లా ఏసీ అండ్ రిఫ్రిజిరేటర్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ జానీ, నబీ కరిముల్లా, ఏసీ కరీముల్లా, ప్రముఖ ప్రసూతి మరియు స్త్రీ వ్యాధి వైద్య నిపుణులు డాక్టర్ చాపల శాంతి కుమారి పాల్గొన్నారు.

ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే బీఎన్ కుమార్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : ఒంగోలు పరిధిలోని పెర్నమిట్ట 39వ డివిజన్ పీర్లమాన్యంలోని మైనారిటీ నాయకులు మసీద్ నందు ఏర్పాటుచేసిన ప్రార్థన కార్యక్రమానికి సోమవారం ఎమ్మెల్యే బిన్ విజయకుమార్ హాజరై ముస్లిం సోదరి సోదరమణులకు రంజాన్ తెలిపారు. జనసేన పార్టీ కార్పొరేటర్ మలగా రమేష్ టీడీపీ నాయకులు వాసేపల్లి వెంకటేశ్వరరెడ్డి కరిచేటి శ్రీనివాసరావు షేక్ అమానుల్లా కల్లూరి వెంకటేశ్వర్లు సాహెబ్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఉగాది పురస్కారానికి ఎంపికైన సాయి

విశాలాంధ్ర - బేస్తవారిపేట : రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ మాల ఉద్యోగుల సంఘం వారు సంయుక్తంగా అందజేస్తున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఉగాది పురస్కారం 2025వ సంవత్సరానికి గాను ప్రకాశం జిల్లా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మంచా సాయి ఎంపికయ్యారు. ఈ మేరకు ఆదివారం టంగుటూరు మండలంలోని తూర్పు నాయుడు పాలెంలో అంబేద్కర్ ఉగాది పురస్కారాన్ని సాయికి అందజేశారు. రాష్ట్రంలో సామాజికంగా వెనుకబడిన వారికి అండగా ఉంటూ సేవ చేస్తున్న వారిని అంబేద్కర్ ఉగాది పురస్కారానికి ఎంపిక చేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన

విశాలాంధ్ర-దొనకొండ: కేంద్ర ప్రభుత్వం వక్ఫ్‌బోర్డు ఆస్తులను కాజేయాలనే దురుద్దేశంతో సవరణ బిల్లును తెచ్చేందుకు చేస్తున్న ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు స్థానిక ముస్లిం పెద్దలు పేర్కొన్నారు. ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆదేశాల మేరకు రంజాన్ పండగ రోజు ఈద్గా వద్ద ప్రార్ధనలకు ముస్లిం సోదరులు నల్ల రిబ్బన్ ధరించి పాల్గొన్నారు. ప్రజాస్వామ్యంలోనే మొదటి సారిగా ప్రతిపక్షాలను పట్టించుకోకుండా మొండిగా ఈ బిల్లు తెచ్చేందుకు బీజేపీ చేస్తున్న కుట్రను అంగీకరించేది లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును తక్షణమే విరమించుకోవాలని, లేదంటే దేశంలో యావత్తు ముస్లిం సమాజం ఏకమై పెద్ద ఎత్తున పోరాటం చేస్తామంటూ హెచ్చరించారు. నిరసనలో ముస్లిం పెద్దలు షేక్.మగ్బుల్ అహ్మద్, ఇబ్రహీమ్, కబీర్, షేక్.మౌలాలి, హుస్సేన్, ఉమ్మర్‌వలి, షేక్.కలీమ్, రఫీ, ఖాశీమ్ తదితరులున్నారు.

ఘనంగా రంజాన్ వేడుకలు

విశాలాంధ్ర-దొనకొండ: మండలంలోని ముస్లిం సోదరులు సోమవారం రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. రంజాన్ పవిత్ర మాసంలో ఉపవాసాలను, ప్రార్థనలను ఆచరించిన ముస్లిం సోదరుల ఆదివారం రాత్రి నెల పొడుపు కనిపించటంతో పెద్దలు రంజాన్ పండగను నిర్ధారించారు. దొనకొండ, మల్లంపేట గ్రామాల్లో ఈద్గా వద్ద అందరూ చేరి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మల్లంపేటలో హజరత్ ఖాదర్‌వలి, దొనకొండలో హజరత్ రఫీ ప్రవిత్ర మాసంలో చేసిన ఉపవాసం ద్వారా చేసిన ప్రార్ధనను దేవుడు అంగీకరించి అనుగ్రహించు దీవెనల గురించి వివరించారు.

మత సామరస్యానికి రంజాన్ ప్రతీక

విశాలాంధ్ర-కొమరోలు : పవిత్రత, త్యాగానికి, మత సామరస్యానికి రంజాన్ ప్రతీక అని మహ్మద్ ఇక్బాల్ హజరత్ అన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని కొమరోలు మండలంలోని కొమరోలు, నల్లగుంట్ల, గుండ్రెడ్డిపల్లి, రాజుపాలెం, ద్వారాకచర్ల, రెడ్డిచర్ల, అల్లినగరం గ్రామాలలో ముస్లిం సోదరులందరూ కలిసి రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

విశాలాంధ్ర epaper.visalaandhra.com మంగళవారం 01 । ఏప్రిల్ । 2025

ఘనంగా ఉగాది వేడుకలు

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక ఆనంద ఆశ్రమంలో భైరవానంద స్వామి ఆధ్వర్యంలో తెలుగు నూతన సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధాన అర్చకులు మణిశర్మ ఆశ్రమంలోని సకల దేవతలకు ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. పంచాంగం శ్రవణం చేశారు. షడ్రుచులతో కలిపిన ఉగాది పచ్చడిని భక్తులకు పంచి పెట్టారు. ఆరవల్లిపాడు గ్రామానికి చెందిన బండారి మధుస్వామి అన్నదానం చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ముస్లిం సోదరులకు మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు నగరం 27వ డివిజన్ నందు రంజాన్ పర్వదిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ సుబ్బారావు ఆధ్వర్యంలో 3వేల మంది ముస్లిం సోదరులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఒకటవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు మాట్లాడుతూ 30 రోజులపాటు ఉపవాస దీక్షను చేపట్టడమే కాకుండా పేదలకు కొనసాగి రంజాన్ పండుగను ముస్లిం సోదరులు అత్యంత వైభవంగా జరుపుకుంటారని అన్నారు. ప్రేమ కరుణ త్యాగాలకు ప్రతిరూపమైన రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిన నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు మైనారిటీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కపిల్ బాషా పటాన్ హనీఫ్ ఖాన్ క్లస్టర్ ఇంచార్జ్ పాలూరి వెంకటేశ్వర రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు పోతంశెట్టి దుర్గా, పప్పు శ్రీనివాసరావు, కొప్పురావూరి సురేష్, చీదెళ్ల ఉమ, గోళ్ల వెంకటేశ్వర్లు, జనసేన పార్టీ నాయకులు అడుసుమల్లి వెంకట్రావు, కుర్రా ప్రసాద్ బాబు మద్దులూరి వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రంజాన్ వేడుకలు

విశాలాంధ్ర - తాళ్లూరు: రంజాన్ పండుగను సోమవారం ముస్లీం సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. ముస్లీం సోదరులు పాల్గొని భక్తి శ్రద్ధలతో నవాజ్లు నిర్వహించారు. తూర్పుగంగవరం, రామభద్రాపురం, శివ రామపురం, మల్కాపురం, బొద్దికూరపాడు, గంగపాలెంలలో ముస్లీం సోదరులు ప్రత్యేక నవాజ్లు నిర్వహించారు. ఒకరికి మరోకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తూర్పుగంగవరంలో వైసీపి జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి ఈద్గా ప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొన్నారు. ముస్లీం సోదరులు, స్థానిక నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. జిల్లా కోఆప్షన్ మెంబర్ ఆదాం షరీఫ్ (బుజ్జి), మల్కాపురం సర్పంచి షేక్ వలి, కో ఆప్షన్ మెంబర్ కరిముల్లాలు శుభాకాంక్షలు తెలిపారు.

విశాలాంధ్ర-పొన్నలూరు : స్థానిక పొన్నలూరు, కే.అగ్రహారం, మాలపాడు, జెడ్ మేకపాడు గ్రామాలలో సోమవారం రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముస్లింల పవిత్ర రంజాన్ పండగను ముస్లిం సోదరులు ఈద్గాల వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు అనంతరం ఒకరినొకరు అలింగణం చేసుకొని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు.

పెరిగిన పశుగ్రాసం ధరలు

విశాలాంధ్ర-దొనకొండ: మండలంలో వర్షాభావ పరిస్థితుల కారణంగా పశువులకు మేత కరువైంది. సాగర్ కాలవ కింద చందవరం, బట్టేపాడు, లక్ష్మీపురం, చెరువుల కింద సిద్ధాయపాలెం, ఆరవల్లిపాడు వంటి కొన్ని గ్రామాల్లోనే వరి సాగు జరుగుతుంది. వీటిలో అధిక శాతం రైతులు మిషన్ కోతలు చేపడుతుండటంతో మూడో వంతు గడ్డి పొలాల్లోనే వృథాగా పోతుంది. మండలంలో 18 వేల ఆవులు, ఎద్దులు, గేదెలు, గొర్రెలు 29,879, మేకలు 3762 ఉన్నాయి. వాటి పోషణకు పోషకులు పలు మార్గాలను ఎంచుకోవటం మొదలుపెట్టారు. కొందరు దూర ప్రాంతాలకు వలసబాట ఆలోచన చేస్తుండగా మరికొందరు ఎండుగడ్డి కొనుగోలు చేస్తున్నారు. మెట్టప్రాంతంలో ఇప్పటికే పశువుల మేత దొరకటం సమస్యగా మారటంతో ఎండు గడ్డికి డిమాండ్ పెరిగింది.

పశుగ్రాసం ధరలకు రెక్కలు

మండలంలో పశుగ్రాసం అందుబాటులో లేకపోవటం మధ్యవర్తులకు లాభసాటిగా మారింది. దర్శి, ముండ్లమూరు ప్రాంతాల నుంచి వరిగడ్డిని తెప్పించి స్థానికులకు బేరాలు కుదురుస్తూ కొంత వారు సొమ్ము చేసుకుంటున్న పరిస్థితి నెలకొంది. ట్రాక్టర్ గడ్డి ధర నేడు రూ.15 వేలకు చేరింది. మండల కేంద్రం నుండి గ్రామాలకు ట్రాక్టర్ వెళ్లేందుకు అదనంగా బాడుగ తీసుకుంటున్నారు. ఈ ధరలకు కొనుగోలు చేసుకోవటం భారమైన పశు పోషకులు పాలకులు, అధికారులు ధరలు నియంత్రణ ప్రయత్నం చేయటం లేదంటూ విమర్శిస్తున్నారు.

ధరల నియంత్రణకు కృషి చేయాలి

రోజంతా పొలాల్లో మేత కోసం వెతకులాట చేసినా పశువుల కడపు నిండని దుస్థితి కనిపిస్తుందని, పెంచిన వాటిని అమ్ముకోలేక అధిక భారాన్ని భరిస్తూ వ్యాపారులు చెప్పిన ధరలకే ఎండు గడ్డి కొనుగోలు చేయాల్సివస్తుందని, ఇప్పటికైనా అధికారులు, పాలకులు పట్టించుకుని గడ్డి ధరల నియంత్రణకు కృషి చేసి, రాయతీపై గడ్డి విత్తనాలు అందించి ఆదుకోవాలని పశు పోషకులు కోరుతున్నారు.

తగ్గిన పాల ఉత్పత్తి

కర్నా హనుమయ్య, గుట్టమీదపల్లి

పొలాల్లో పచ్చి గడ్డి లేక పాల ఉత్పత్తి సైతం తగ్గిపోతుంది. వరిగడ్డి కొనుగోలు ధరలు ఆకాశాన్నంటడంతో పశు పోషణ కష్టంగా ఉంది. చేసేదేమి లేక నాకున్న నాలుగు గేదెల పోషణ కోసం ట్రాక్టర్ గడ్డి రూ.15 వేలకు కొనుగోలు చేశాను. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే పోషించలేక అమ్ముకోవాల్సిన పరిస్థితి తప్పదు.

ఘనంగా రవిశంకర్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ఒంగోలు : రవిశంకర్ గ్రూప్ అధినేత, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ నాయకులు కంది రవిశంకర్ పుట్టినరోజు సందర్భంగా ఒంగోలు లోని మరాఠీ పాలెం నందు ఓల్డ్ బందర్ రోడ్డులో గల ఆయన నివాసం వద్ద ఒంగోలు నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో 50కేజీల భారీ కేక్ కట్ చేపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి పార్టీలోకి వచ్చిన నాటి నుండి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తున్న వ్యక్తి కంది రవిరవిశంకర్ అనీ రాబోయే రోజుల్లో రవిశంకర్ మరింత ఉన్నతమైన స్థానానికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి చనపతి రాంబాబు మాట్లాడుతూ అందర్నీ కలుపుకొని పోయే వ్యక్తి రవిశంకర్ ని అలాంటి వ్యక్తి రావనున్న రోజుల్లో మరింత ఉన్నతమైన పదవులు పొందాలని పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేయాలని అన్నారు, అలానే కూటమి పక్ష నాయకులు కలిసి కంది రవిశంకర్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు, కళ్యాణ్ ముత్యాల, కృష్ణ పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యురాలు బొందిల శ్రీదేవి, ఒంగోలు నగర జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల,ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శులు గోవింద్ కోమలి,మనోజ్ రాయల్, ఆకుపాటి ఉష,ఉంగరాల వాసు, ఒంగోలు నగర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శులు తన్నీరు ఉష, సుంకర కళ్యాణి, 3వ డివిజన్ అధ్యక్షురాలు షేక్ ముంతాజ్ పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు నిరసన

విశాలాంధ్ర - తాళ్లూరు: కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకు వస్తున్న వక్ఫ్ సవరణ బిల్లుకు ఈద్గాల వద్ద ముస్లీం సోదరులు నల్ల రిబ్బర్లు ధరించి నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వక్స్ సవరణ బిల్లు తీసుకువస్తూ వారి హక్కులను కాల రాసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ముస్లీంల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ వైఖరిని మార్చుకోవాలని కోరారు. ముస్లీం వేల్పేర్ మండల అధ్యక్షులు, వార్డు సభ్యులు ఫజల్, ముత వల్లి, రసూల్, కాలం, హుస్సేన్ బాష, మదార్ వలి, మత గురువులు పాల్గొన్నారు.

ఘనంగా చెన్నకేశవ స్వామి గ్రామోత్సవం

విశాలాంధ్ర - బేస్తవారిపేట : ఉగాది పర్వదినం సందర్భంగా మండలంలోని సింగరపల్లి గ్రామంలో చెన్నకేశవస్వామి గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేళ, తాళాలు, మంగళ వాయిద్యాలతో స్వామి వారిని అట్టహాసంగా గ్రామోత్సవం నిర్వహించారు. ముందుగా భక్తులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

పవిత్రతకు, త్యాగానికి, మత సామరస్యానికి రంజాన్ ప్రతీక

మంత్రి బాల వీరాంజనేయస్వామి

విశాలాంధ్ర-కొండపి : పవిత్రతకు త్యాగానికి మత సామరస్యానికి రంజాన్ ప్రతీక అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని కొండపిలో సోమవారం ముస్లిం సోదరులతో కలిసి రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు. పండుగ నాడు ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేయడం సంతోషంగా ఉందని మంత్రి అన్నారు. రంజాన్ సందర్భంగా కొండపి ఈద్గాలో ముస్లింలతో కలిసి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు మంత్రి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....ఉపవాస దీక్షల ద్వారా పరిఢవిల్లిన క్రమశిక్షణ, సహోదరత్వం, దాతృత్వం, దైవభక్తి, ఆధ్యాత్మిక చింతనల కలయిక పవిత్ర రంజాన్ మాసం అన్నారు. ధనిక, పేద తేడా లేకుండా ముస్లిం సోదరులందరూ మసీదుల్లో ప్రార్థనలు చేస్తారు. సాటి మానవునికి మేలు చేయాలని ఖురాన్ చెప్తోంది. కొండపిలో ఈద్గా నిర్మాణానికి నాడు టీడీపీ ప్రభుత్వం సహకరించింది. ముస్లిం మైనార్టీల అభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయం. బడ్జెట్లో ముస్లిం మైనార్టీల సంక్షేమానికి రూ.5,434 కోట్లు కేటాయించాం అన్నారు. ఇమామ్‌లు, మౌజములకు ప్రతినెలా గౌరవ వేతనం ఇస్తున్నాం. హజ్ యాత్రకు వెళ్లేవారికి ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. కూటమి ప్రభుత్వం వచ్చాక మసీదులు, షాదీ ఖానాలకు మరమ్మతులు చేస్తున్నామన్నారు.

ప్రజారోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

– ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

విశాలాంధ్ర – మార్టూరు : ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యం ఇస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ఆది వారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సిఫారసు మేరకు అనారోగ్యంతో బాధ పడుతూ చికిత్స పొందిన పలువురికి సీఎం సహాయ నిధి నుంచి సీఎంఆర్ చెక్కులను అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నియో జకవర్గంలోని అర్హులైన పేదలకు 43 మందికి 22,82,304 చెక్కులను అందించినట్లు ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు.కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పర్చూరు నియోజకవర్గంలోనిముఖ్యమంత్రి సహాయ నిధి 317 మందికి రూ.3,60,22,467లు అందిం చినట్లు వెల్లడించారు. గతం వైసీపీ ప్రభుత్వం ఐదు సంవత్సరాలు ఎన్నో వేల కోట్ల రూపాయలు

పేదలకు ఉచితంగా ఇస్తున్నామని గొప్పలు చెప్పి పేదలకు ఉపయోగపడే సీఎం సహాయ నిధిని పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు.కనీసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులకు కూడా ఏ ఒక్కరికి కూడా లబ్ది చేయనివ్వకుండా కక్షపూరి తంగా వ్యవహరించిందన్నారు.

బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు

– మంత్రి గొట్టిపాటి రవికుమార్

విశాలాంధ్ర – బల్లికురవ : అద్దంకి నియోజకవర్గం పరిధి లోని గ్రామాలలో బీటీ రోడ్ల నిర్మాణం కొరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద రూ.7కోట్ల 72లక్షలు మంజురైనట్లు విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.దీనిలో భాగంగా తిమ్మన పాలెం టు ఎర్ర బాలెం రోడ్డుకు రూ.1.20కోట్లు, బండి వారిపాలెం టూ మిన్నేకల్లు రోడ్డుకు రూ.3కోట్లు, సంత మాగులూరు టు నెహ్రూనగర్ రూ.1.50కోట్లు, ఎన్ హెచ్-5 టూ గుడిపాడు 0.80లక్షలు, ఎన్ హెచ్-5 టు కుర్ర వానిపాలెం రూ.0.17లక్షలు, ముప్పవరం టు కొండమూరు 0.45లక్షలు, పి.గుడిపాడు టు అలవలపాడు 0.60లక్షలు మంజూరయ్యాయన్నారు. కూటమి ప్రభు త్వంలో గ్రామీణ రోడ్ల నిర్మాణానికి కట్టుబడి ఉందని తెలిపారు.

దివ్య ఖురాన్ విశిష్టతను తెలపటమే రంజాన్

విశాలాంధ్ర – పర్చూరు : మానవాళి మనుగడకు దిశా నిర్దేశం చేసిన పవిత్ర గ్రంథం ఖురాన్ అని ఇమామ్ తెలిపారు. స్థానిక మార్కెట్ యార్డులో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్థలంలో రంజాన్ ప్రార్థనలు జరిగాయి. ఇమామ్ మాట్లాడుతూ ముస్లిం సంవత్సరాది మొహరంతో ప్రారంభమవుతుందని, 9వ నెల రంజాన్ మాసంలో దివ్య ఖురాన్‌ను భూమి మీదకు పంపిన నెల అని తెలిపారు. ఖురాన్‌లో 30 అధ్యాయాలు ఉన్నాయని రోజుకొక అధ్యయనం చొప్పున విశిష్టతను తెలుపుతూ భూమి మీదకు అల్లా సందేశం పంపారని తెలిపారు. రోజుకు ఐదు పూటలా నమాజ్‌తో పాటు ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని, ఉపవాస ప్రార్థనలు చేయాలని తెలిపారు. రంజాన్ శుభా కాంక్షలు తెలుపుకున్నారు. భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగను జరుపుకున్నారు.

ఉద్యోగికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర–పర్చూరు : పర్చూరు రోటరీ ఆధ్వర్యంలో నిర్వహించే గంగా శుద్ధ జలం ప్లాంట్‌లో గత 16 సంవత్స రముల నుండి పనిచేసి, అనా రోగ్య కారణం వల్ల పని విరమించుకున్న అందె వెంకట్రావుకు మందులు ఖర్చుల నిమి త్తం సపోర్టు ద్వారా రూ.20వేలు ఆర్థిక సాయం క్లబ్ అధ్యక్షుడు కృష్ణ మోహన్ అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ కోమటి ఆంజనేయులు, పంబి సదానందరెడ్డి, పాబోలు వెంకన్న, కోట శ్రీనివాసరావు, ముప్పంగి వెంకటసుబ్బయ్య, గడ్డిపాటి శ్రీనివాసరావు, తేళ్ళ రమేష్‌చంద్ర, జువ్వాది సుధాకర్, రోటరీ గంగ సిబ్బంది పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర – బాపట్ల టౌన్ : వేసవి కాలంలో పాదచారులు ప్రయాణికుల దాహార్తిని తీర్చ డానికి బాపట్ల తహసీల్దార్ కార్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంచి నీటి చలివేంద్రాన్ని బాపట్ల ఆర్డీఓ గ్లోరియా, తహసీల్దార్ సలీమా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి ప్రారంభించారు.మంచి నీరు కూడా డబ్బు పెట్టి కొనవలసిన పరిస్థితి ఏర్పడిన రోజులలో వేసవి కాలంలో ప్రయాణికుల దాహార్తిని తీర్చడానికి చల్లని మంచి నీటిని ఉచితంగా ఏర్పాటు చేయడం జరిగిందని ఆర్డీఓ గ్లోరియా తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్వామివారి ఆలయంలో పంచాంగ శ్రవణం

విశాలాంధ్ర–పర్చూరు : మండల లోని చెరుకూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ త్రివిక్రమ, అగస్త్యే శ్వర స్వామివారి దేవస్థానంలో శ్రీవిశ్వావసునామ సంవత్సర తెలుగు నూతన సంవత్సర పంచాంగ శ్రవణం పంచాంగం కర్త శ్రీకంచి బొట్ల శ్రీనివాస శర్మచే చెప్పటం జరిగింది.భక్తులకు తీర్థ ప్రసాదాలు, ఉగాది పచ్చడి అందించడం జరిగింది.సదురు కార్యక్రమాన్ని దేవస్థానం కార్యనిర్వహణ అధికారి మల్లవరపు నాగయ్య పర్యవేక్షించారు.

శ్రీరామచంద్రమూర్తికి ఉగాది పురస్కారం

విశాలాంధ్ర – అద్దంకి : సాహిత్య రంగంలో విశిష్ట సేవలందించిన అద్దంకి పట్టణానికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పుట్టంరాజు శ్రీరామచంద్ర మూర్తికి ఆదివారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన ఉగాది పురస్కారాల కార్యక్రమంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఉగాది పురస్కారాన్ని ప్రధానం చేసి ఘనంగా సత్కరించారు. శ్రీరామచంద్రమూర్తిని సాహితీవేత్తలు అభినందించారు.

సింగరకొండ అర్చకునికి ఉగాది పురస్కారం

విశాలాంధ్ర – అద్దంకి : సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో అర్చకునిగా సేవలందిస్తున్న వేలమూరి శ్రీరామచంద్రమూర్తికి జిల్లా అర్చక, వైదిక, స్మార్త ఆగమన పురస్కారాన్ని జిల్లా కలెక్టర్ వెంకట మురళి ఆదివారం అందజేశారు. పురస్కారం అందుకున్న శ్రీరామచంద్ర మూర్తికి ఈవో తిమ్మనాయుడు, ఆలయ అర్చకులు,ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవం

విశాలాంధ్ర – కర్లపాలెం : కొత్త నందాయపాలెం ఎంపీటీసీగా తన సెగ్మెంట్ పరిధిలోని భారత్ పెట్రోలియం వారి పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడం చాల సంతోషంగా ఉందని రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అన్నారు.నూతన పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వైసిపీ సీనియర్ నాయకులు మందపాటి పరమానంద కుమార్ పాల్గొన్నారు. భారత్ పెట్రోల్ బంక్ భార్గవి స్కూల్ అధినేత పేరాల వెంకట సురేష్‌కు పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ద్విచక్ర వాహనం ఢీకొని కూలీకి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర – అద్దంకి : ద్విచక్ర వాహనం ఢీకొని ఇటుక బట్టీ కూలీకి తీవ్ర గాయాలైన సంఘటన అద్దంకి కలవకూరు రోడ్డులో ఇటుక బట్టీల వద్ద ఆదివారం రాత్రి జరిగింది. కలవకూరు రోడ్డులో ఇటుక బట్టీల వద్ద కూలీగా పనిచేస్తున్న కె.ఎర్రయ్య (30) ఆదివారం రాత్రి రోడ్డు దాటుతుండగా ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఎర్రయ్యకు తలకు, కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని 108 సిబ్బంది చికిత్స నిమి త్తం అద్దంకి ప్రభుత్వ చేర్పించారు. పరిస్థితి విషమంగా ఉండడ ంతో అతనిని ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు తరలించారు.

వరికుప్పను దగ్ధం చేసిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర – బాపట్ల టౌన్ : వరి కుప్పను దగ్ధం చేసిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని భవనం వారిపాలెం టిడిపి యూనిట్ ఇన్‌ఛార్జ్ మోదుగుల శంకర్ రెడ్డి తెలిపారు. పిట్టలవానిపాలెం మండలం కోమలి గ్రామంలో టీడీపీ నాయకులు కలకోట కిషోర్ రెడ్డి వరికుప్పను దగ్ధం చేయడం హేయమైన చర్య అని శంకర్ రెడ్డి అన్నారు. అగ్నికి ఆహుతి అయిన వరి కుప్పను పరిశీలించి ఆయన మాట్లాడుతూ గ్రామంలో కలకోట కిషోర్ రెడ్డిపై రాజకీయ కక్షతోనే ఈ విధమైన దుశ్చర్యకు పాల్పడినట్లు అను మానం వ్యక్తం చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వంలో కూడా ఈ విధంగా జరగడం ఏమిటని ప్రశ్నించారు. ఈ విషయంపై పోలీసులకు రాత పూర్వకంగా ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. క్షుణ్ణంగా విచారించి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని శంకర్ రెడ్డి డిమాండ్ చేశారు.

ఉచిత మెడికల్ క్యాంపులు

విశాలాంధ్ర – వేమూరు : ఉచిత మెడికల్ క్యాంపులు గ్రామీణ పేద ప్రజలకు ఎంతగానో ఉపకరిస్తాయని మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయ బాబు అన్నారు. సోమవారం వేమూరు మండలంలోని బలిజేపల్లి గ్రామంలో నీలా ఆనందరావు కమల జ్ఞాపకార్థం డొనేట్ ఫర్ పూర్ స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్ వైద్య నిపుణులతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరాన్ని జొన్నలగడ్డ విజయబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ పేద ప్రజలకు వైద్యం అందించే దృక్పథంతో ఏర్పాటు చేసిన ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగపరచుకో వాలన్నారు. వైద్య శిబిరంలో డాక్టర్ అన్వేష్ కుమార్,డాక్టర్ రాజశేఖర్ కాసుల,డాక్టర్ తేజస్వి జల్లేపల్లి, డాక్టర్ పవన్ కుమార్‌లు రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందించారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు దొప్పలపూడి సుధాకర్, గ్రామ సర్పంచ్ బొజ్జ వెంకాయమ్మ, కోగంటి విశ్వం, బుచ్చి వెంకయ్య, సంస్థ ప్రతినిధులు ఎల్వీ రాకేష్, అనుపం, దేవరాజ్, రాజు, హర్షిత్, సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింలు నిరసన

విశాలాంధ్ర – బల్లికురవ : ముస్లింల హక్కులను కాలరాసే విధంగా విలువైన వక్ఫ్ ఆస్తులను కాజేయాలనే దురుద్దేశ్యంతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ముస్లింలకు వ్యతిరేకంగా వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును తీసుకు రావాలని ప్రయత్నాలు చేస్తుందని,ఈ చర్యలను ముస్లిం సమాజం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ముస్లిం సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు. సోమవారం ముస్లింల పర్సనల్‌లా బోర్డు ఆదేశాల మేరకు ఈదుల్ ఫితార్ (రంజాన్)నమాజ్‌కు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.రంజాన్ పండుగ సందర్భంగా సంతమాగులూరు మండలంలోని ఏల్చూరు, కొమ్మాలపాడు,కొప్పరం తదితర ప్రాంతంలోని ముస్లింలు ప్లకార్డులు చేత భూని వీధుల్లో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో మొట్ట మొదటి సారిగా ప్రతిపక్షాల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకోకుండా మొండిగా ఈ బిల్లును తీసుకోరావాలనే బీజేపీ కుట్రలను మేం ఎట్టి పరిస్థితిల్లో అంగీకరించమన్నారు.కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును తక్షణమే విరమించుకోవలని ముస్లింలు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏల్చూరు గ్రామ అన్ని మసీదుల ముతవల్లిలు,ముస్లిం సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర epaper.visalaandhra.com మంగళవారం 01 । ఏప్రిల్ । 2025

మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా తాండ్ర ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మాజీ సైనికుల రాష్ట్ర స్థాయి నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం విజయవాడలోని స్వాతంత్ర్య సమర యోధుల బిల్డింగ్‌లో నిర్వహించారు. రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘానికి మొదటి రాష్ట్ర అధ్యక్షులుగా మాజీ సైనిక సంక్షేమ సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు,వైస్ ప్రెసిడెంట్‌గా అనంతపురానికి చెందిన పట్నం విశ్వేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ సూరెడ్డి శివకుమార్ రాజమండ్రి, జాయింట్ సెక్రటరీగా ఇళ్లా మన్మధ రావు శ్రీకాకుళం ట్రెజరర్‌గా కే.ఉమా మహేశ్వరరావు ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాజీ సైనికుల సమస్యలపై పోరాడటానికి మాజీ సైనికులకు అందవలసిన సంక్షేమాన్ని అందేవిధంగా సరైన చర్యలు తీసుకోవటానికి నూతన రాష్ట్ర కమిటీ సిద్ధంగా ఉంటుందని తాండ్ర సాంబ శివరావు తెలియజేశారు. మాజీ సైనికుల సంక్షేమం కోసం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంతో మమేకమై పని చేయుటకు సిద్ధంగా ఉంటాము అని రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్ పర్వదిన వేడుకలు

విశాలాంధ్ర - నిజాంపట్నం : పవిత్ర రంజాన్ సందర్భంగా నెల రోజుల పాటు భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లీంలు సోమవారం రంజాన్ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని నిజాంపట్నం, దర్వేష్పాలెం, ఎక్స్-మిలటరీ కాలనీ, బావాజీ పాలెం, కోపూరి వారి పాలెం, అడవులదీవి తదితర గ్రామాల్లోని ఈద్గాల వద్దకు ముస్లిం సోదరులు ఉదయం 9 గంటలకే చేరుకొని ప్రత్యేక నమాజ్ ప్రార్థనలు చేశారు. ఆయా ఈద్గాల వద్ద ముస్లిం మత పెద్దలు రంజాన్ విశిష్టతను సందే శించారు. అన్ని సేవలకు మించి మానవసేవే అత్యున్నతమైనదని చాటిచెప్పే రంజాన్ పండుగ లౌకికవాదానికి, మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని వారు తెలిపారు.

- వక్ఫ్ సవరణ బిల్లుకి వ్యతిరేకంగా నిరసన :

ముస్లిం పర్సనల్‌లా బోర్డు పిలుపు మేరకు వక్ఫ్ సవరణ బిల్లు 2024కి వ్యతిరేకంగా నిజాంపట్నం ఈద్గా వద్దకు నమాజ్ ప్రార్థనలు చేసేందుకు వచ్చిన ముస్లిం సోదరులు నల్ల రిబ్బన్లు కట్టుకొని తమ నిరసనను వ్యక్తం చేశారు. వక్ఫ్ సవరణ బిల్లు 2024ను వ్యతిరేకించాలని అన్ని రాజకీయ పార్టీలకు ఈ సందర్భంగా ముస్లింలు విజ్ఞప్తి చేశారు.

టీడీపీ సభ్యత్వ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : ఒక మనిషి జీవితంలో ఐడెంటిటీ అనేది చాలా విలువైనదని పిట్టలవానిపాలెం మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సౌపాటి అన్నారు. బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని సంగుపాలెం గ్రామంలో టీడీపీ మెంబర్షిప్ గుర్తింపు కార్డులను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గ్లోరి యానెట్ మాట్లాడుతూ ప్రతి మనిషికి జీవితంలో ఒక గుర్తింపు అనేది చాలా ముఖ్యమైన విషయం ఇలాంటి పరిస్థితులలో నేను పార్టీ గుర్తింపు కార్డులు పంపిణీ చేయడం నాకు పార్టీ కల్పించిన గొప్ప అవకాశంగా నేను భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐ టీడీపీకి చెందిన మాట్లాపూడి నిఖిల్, బర్మా జాన్‌బాబు, బర్మా శామ్యూల్, బర్మా చంటి, చందోలు రవి కుమార్, గురిందపల్లి బాబురావు, చెరుకూరి యాదయ్య, సంపతి, దేవరకొండ అజయ్, బర్మా పిన్ని, రఫయేలు, టీడీపీ కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

మెరుగైన సౌకర్యాలు కల్పించటమే ప్రభుత్వ లక్ష్యం

- రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

విశాలాంధ్ర - రేపల్లె : రాష్ట్ర ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్ అన్నారు. సోమవారం రేపల్లె ఆర్టీసీ బస్టాండులో 10 ఆర్జీసీ బస్సు సర్వీసులను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణతో కలిసి మంత్రి అన గాని సత్యప్రసాద్ ప్రత్యేక పూజలు చేసి ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్య ప్రసాద్ మాట్లాడుతూ అడిగిన వెంటనే రేపల్లెకు ఆర్టీసీ బస్సులు కేటాయించిన ముఖ్యమంత్రి చంద్ర బాబుకి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి సారథ్యంలో ఆర్టీసీని మరింత బలో పేతం చేసి ప్రజలకు మరింత నాణ్యమైన సేవలను అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఆర్టీసీ చైర్మన్ కొనకల్ల నారాయణ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో ప్రజల సౌకర్యార్థం అదనపు సౌకర్యాలు కల్పిస్తా మన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో ఎలక్ట్రికల్ బస్సులు నడిపే విధంగా కృషి చేస్తామన్నారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలను ఆనాటి వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందని,రోడ్లు ధ్వంసం అయ్యాయని,భూ కబ్జాలకే ఆ ప్రభుత్వం పని చేసిందని ఎద్దేవా చేశారు. అనంతరం ఆర్టీసీ ఉద్యోగులు గజమాలతో మంత్రులను ఘనంగా సన్మానించి సత్కరించారు. కార్యక్ర మంలో తెలుగుదేశం నాయకులు పంతాన్ని మురళి, చెన్ను నాగమల్లేశ్వరరావు, తాడిపర్తి మల్లికార్జునరావు, సురేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె.సాంబశివరావు, డిపో మేనేజర్ ఎస్.సునీల్ కుమార్, బిజెపి, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సరస్వతి విద్యామందిర్ భవన నిర్మాణానికి మంత్రులు శంకుస్థాపన

విశాలాంధ్ర - రేపల్లె : మండలంలోని చాట్రగడ్డ గ్రామంలో సనాతన వేదాంత నిష్ఠాశ్రమ సరస్వతీ విద్యా మందిర్ పాఠశాల నూతన భవనాల నిర్మాణ శంకు స్థాపన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. రూ.9 కోట్లతో నిర్మించనున్న కొత్త భవనాలకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్,మంత్రి సత్యకుమార్ యాదవ్, అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణతో కలసి భూమి పూజ చేశారు. విద్యాదానం మహాదానం అనే విషయాన్ని గుర్తించి వందేళ్ల కిందటే భూమి ఇవ్వడంతోపాటు విరాళాలతో పాఠశాల ఏర్పాటుకు నేతృత్వం వహించిన దాతలు వీరమాచినేని ఆంజనేయ శాస్త్రి, మైనేని రాజగోపాల్‌రావు, వెలగపూడి రామకృష్ణ, మైనేని సీతారామయ్యకి ధన్యవాదాలు తెలిపారు. కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ పంతాన్ని మురళీధర్ రావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి జి.శ్రీనివాస రావు, జెడ్పిటిసి నర్రాసుబ్బయ్య, రేపల్లె మండల టీడీపీ కన్వీనర్ రేపల్లె రామాంజనేయులు, ఆర్డీఓ రామలక్ష్మి, తాసిల్దార్ శ్రీనివాసరావు, పలువురు టీడీపీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

భక్తి విశ్వాసాలకు ప్రతిరూపం రంజాన్

విశాలాంధ్ర - చీరాల రూరల్ : భక్తి విశ్వాసాలకు ప్రతిరూపంగా రంజాన్ పర్వదినం నిలుస్తుందని ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య అన్నారు. రంజాన్ పర్వదినాన చీరాల మండలం సాల్మన్ సెంటర్ పంచాయితీ, పేరాల పరిధులలో ఉన్న ఈద్గా హాలు, దర్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలు ఆచరిస్తారన్నారు. మత సామంస్యానికి ప్రతీకగా రంజాన్ పర్వదినం నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, భారతీయ జనతా పార్టీల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

అద్దంకి : పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా సోమవారం పలు మసీదులలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు ఆచరించి అల్లాకు ప్రార్థనలు చేశారు. ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలిం గనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

యద్దనపూడి : పవిత్ర రంజాన్ వేడుకలను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మండల ంలోని యద్దనపూడి,గన్నవరం, పూనూరు, పోలూరు, జాగర్లమూడి, గ్రామాలలో ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొన ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. గత నెల రోజుల నుంచి రంజాన్ మాసపు ఉపవాస దీక్షలు,చేసి ప్రార్థనలకు చివరి అంకమైనలో సోదరభావంతో అందరిలో సమానత్వం, సమైక్యతా స్ఫూర్తిని నింపాలని,పవిత్ర రంజాన్ పర్వదినాన్ని శాంతి, పరస్పర సహకారం,ఐకమత్యంతో కలిసి మెలిసి జీవించాలని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో షేక్ బాజీ, పి.మస్తాన్ వలి, షేక్ సుభాని, ఇసుబ్, కాలేషా వలి పాల్గొన్నారు.

బాపట్ల టౌన్ : బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని ముస్లిం సోదర,సోదరీమణులందరికి మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి సోమవారం రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పవిత్రమైన రంజాన్ పర్వదినం మన అందరిలో సోదర భావం, సమానత్వం, సమైక్యతా స్ఫూర్తిని పెంపొందించి, కొత్త ఉత్సాహాన్ని నింపాలని ఆకాంక్షిస్తూ బాపట్ల పురపాలక సంఘ పరిధి లోని ముస్లిం సోదర సోదరీమణులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

కొల్లూరు : రంజాన్ పర్వదినోత్సవ వేడుకలు కొల్లూరు మండల పరిధిలో ఘనంగా జరిగాయి. సోమవారం రంజాన్‌ను పురస్కరించుకొని మండలంలోని కొల్లూరు, అనంతవరం, ఈపూరు, బొద్దులూరుపాడు తదితర గ్రామాలకు చెందిన ముస్లీంలు మండల కేంద్రం క్రాప రోడ్డులోని ఈద్గా వద్దకు తరలివెళ్లి ప్రత్యేక ప్రార్దనలు నిర్వహించారు.

రేపల్లె : నెలరోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు చేసిన ముస్లిం సోదరులు ఆదివారం సాయంత్రం నెలవంక కనిపించడంతో సోమవారం రంజాన్ పండుగను ఈదుల్ ఫితర్‌గా భక్తిశ్రద్ధలతో సామూహిక ప్రార్థనలు నిర్వహించి ఉపవాస దీక్షలను విరమించారు. గత నెల రోజులుగా ఎంతో పవిత్రంగా దీక్షలు చేపట్టి అల్లా యొక్క అనుగ్రహానికి ముస్లిం సోదరి సోదరులు ఆశీస్సులు అందుకున్నారు. సోమ వారం తెల్లవారుజామున నుండి మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం మసీదు మత పెద్దల సమక్షంలో ఉపవాస దీక్షలను విరమించారు. అనంతరం పట్టణంలో చిన్న పెద్ద కుటుంబ సభ్యులు ఐక్యత ప్రతిబింబించే విధంగా పట్నంలో ర్యాలీ నిర్వహించి రేపల్లెలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున తరలివచ్చి సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. ప్రముఖులు రాజకీయ నాయ కులు ముస్లిం సోదరులకు రంజాన్ ముగింపు శుభాకాంక్షలు తెలిపారు. పరస్పరం కరచాలనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

బయోగ్యాస్ శంకుస్థాపన విజయవంతం చేయండి

– ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : కనిగిరి నియోజక వర్గంలోని పీసీపల్లి మండలం లోని దివాకరపల్లిలో ఏప్రిల్ 2న జరిగే బయోగ్యాస్ ప్లాంట్ ప్రారంభోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని స్థానిక ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని సిఎస్పురంలోని టీడీపీ పార్టీ కార్యాలయంలో ఆయన పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ సమావేశానికి వచ్చే ప్రజానీకానికి నాయకులకు, కార్యకర్తలకు ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించాలని సూచించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలాబాల వీరాంజనేయ స్వామి రిలయన్స్ అధినేత కుమారుడు అనంత అంబానీ ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్లు తెలిపారు. వివిఐపీలు వీఐపీలు పెద్ద సంఖ్యలో హాజరు కానుండడంతో సభను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనిబోయిన వెంగయ్య స్థానిక నాయకులు మన్నేపల్లి శ్రీనివాసులు చెరుకుపల్లి వెంకటరెడ్డి నాగిశెట్టి చిన్న మాల కొండయ్య దొనపాటి మోహన్ రెడ్డి బత్తుల వెంకటాద్రి బత్తుల శ్రీనివాసులు కే వెంకట కొండయ్య సోమిశెట్టి వెంకటేశ్వర్లు సిఎస్పురం ఉపసర్పంచ్ పాములపాటి నరసయ్య చాలా సుబ్బయ్య చావా శేఖర్ పాయల తిరుత్తయ్య ఈశ్వరయ్య పాలపర్తి నారాయణరావు కాలువ నరసయ్య తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

ముస్లీం మైనార్టీలకు అండ టీడీపీ

విశాలాంధ్ర-దర్శి : రంజాన్ సందర్భంగా కురిచేడు రోడ్డులోని ఈద్గా మైదానం వద్ద శనివారం జరిగిన నవాజ్ కార్యక్రమంలో టీడీపీ పార్టీ యువనేత డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పాల్గొని మాట్లాడారు. మైనార్టీల అభివృద్దే ధ్యేయంగా మన ప్రియతమ సీఎం నారా చంద్రబాబు నాయుడు, డీప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు నిరంతరం కృషి చేస్తున్నారని మైనార్టీల హక్కుల కోసం వారి అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆయన వివరించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు అడిగిన కొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు డాక్టర్ కడియాల లలిత్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వపరంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా ఈద్గా అభివృద్ధికి అవసరమైన ప్లాట్ ఫామ్ నిర్మాణానికి వ్యక్తిగతంగా 2 లక్షల విరాళంగా ప్రకటించారు. గతంలో కూడా మసీదు అభివృద్ధికి ముస్లిం సోదరులు కోరిక మేరకు రూ.7,86,000 ఇచ్చినట్లు ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా షాదీ ఖానా ఏర్పాటు మసీదును పూర్తి చేయడం ఈద్గా అభివృద్ధి తదితర అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వపరంగా నగర పాలక పంచాయతి నుండి నిధులు మంజూరు చేపిస్తానని డాక్టర్ లలిత ప్రకటించారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యంగా దర్శి ప్రాంతంలో మైనార్టీలకు తగిన గుర్తింపుని ఇచ్చి ఆదరిస్తామని నామినేటెడ్ పోస్టులు భర్తీలో కూడా వారికి ప్రాధాన్యతనిస్తామని ఈ సందర్భంగా డాక్టర్ కడియాల లలిత్ సాగర్ హామీ ఇచ్చారు. ప్రకటించిన రూ.2 లక్షల విరాళాన్ని అక్కడికక్కడే ముస్లిం పెద్దలకు అందజేశారు. ఈ కార్యక్రమం లో దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి నియోజకవర్గంలోని ముస్లిం సోదరులు, షేక్ మౌలాలి, కౌన్సిలర్ వలిబాబు, సుభాని, చిరంజీవి, చాతరాసి కొండయ్య, బ్రహ్మయ్య తదితర నాయకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వావసు నామ ఉగాది సంబరాలు

– పలు రంగాలోని 15 మంది ప్రముఖులకు విశిష్ట పురస్కారాలు

విశాలాంధ్ర-మార్కాపురం : పట్ట ణంలోని నెహ్రూ బజారులో గల శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో ఆది వారం శ్రీ విశ్వావసు నామ ఉగాది వేడుకలు వైభవంగా నిర్వహిం చారు. ముందుగా అర్చకులు రవి శర్మ ఉగాది పంచాంగ శ్రవణం వినిపించారు. అనంతరం మందిరం కార్య దర్శి గోపాలుని హరిహర రావు అధ్యక్షతన విశిష్ట సేవా పురస్కార కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణానికి చెందిన పలు రంగాల్లో ప్రముఖులైన 15 మందికి విశిష్ట సేవా పురస్కారాలను అందజేస్తూ ఘనంగా సత్కరించారు. ఆధ్యాత్మిక సేవా రంగాల్లో యం.నాగ మల్లికార్జున రావు, గుంటక సుబ్బారెడ్డి, నారాయణం తులసీ గార్లను విశిష్ట సేవా పురస్కారాలను అందచేసి సత్కరించారు. ఎన్జీవో సంఘం అధ్యక్షులు బి.శ్రీనివాస శాస్త్రి,ఆలయ కమిటీ అధ్యక్షులు పేరం సత్యనారాయణ, కోశాధికారి నాగరాజు ప్రసంగిం చారు. ఆలయ మహిళ సంఘం, యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మాదాల నారాయణ మృతి

విశాలాంధ్ర- చీమకుర్తి: చీమకుర్తి మండలం కోనంనేనివారి పాలెం సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ మాదాల నారాయణ మృతి చెందారు.వారి భౌతికాయానికి పూలదండలు వేసి ఎర్ర జెండా కప్పి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూ తిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్కే. బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు జీ.వి. కొండా రెడ్డి, కంకణాల ఆంజనేయులు,మాజీ జిల్లా కార్యదర్శి జాల అంజయ్య,జిల్లా నాయకులు కమిటీ వెంకట్రావు, పూసపాటి వెంకట్రావు,కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు, మండల నాయ కులు టి.రామారావు,కె. చిన్నపరెడ్డి, వెంకటేశ్వర్లు, బెజవాడ శ్రీను, పొత్తూరి సురేష్, కుటుంబ సభ్యులు బంధువులు అంతిమయాత్రలో పాల్గొన్నారు.

పవిత్రతకు, త్యాగానికి , మత సామరస్యానికి ప్రతీక రంజాన్

విశాలాంధ్ర-పామూరు రూరల్ : పవిత్రతకు, త్యాగానికి, మత సామరస్యానికి రంజాన్ ప్రతీక అని మండల టీడీపీ పార్టీ నాయకులు యారవ శ్రీనివాసులు అన్నారు. సోమవారం స్థానిక ఈద్గా ప్రాంగణంలో పెద్ద ఎత్తుగా ముస్లిం సోదరులు పాల్గొని ప్రార్థనలు చేశారు. యారవ శ్రీనివాసులు ప్రార్థనలో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని ఉప్పుగుండూరులో హైస్కూల్ సమీపంలో రజకుల క్వారీ కుంటలో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైన సంఘటన సోమవారం జరిగింది. వివరాల మేరకు క్వారీకుంటలో వ్యక్తి మృత దేహం తేలడం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం తెలిపారు. దాంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాద వివరాలు సేకరిం చి మృతదేహాన్ని వెలికి తీసి పంచనామ నిర్వహించి పోస్ట్ మార్టంకు ఒంగోలు తరలించారు. మృతి చెందిన వ్యక్తికి 30నుండి 40సంవత్సరాలు వయస్సు ఉంటుంది మృతి చెందిన వ్యక్తి తెలుపు రంగు చొక్కా , బులుగు ప్యాంటు ధరించి ఉన్నాడు. మృతి చెందిన వ్యక్తికి సంబందించి ఎటువంటి ఆదారాలు లేక పోవడంతో ఎవరని నిగ్గు తేలలేదు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ బి శ్రీకాంత్ తెలిపారు.

అంకబాబుకు కళారత్న అవార్డు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : సీఎస్‌పురం పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కొల్లు అంకబాబు ఉగాది పండుగ సందర్భంగా ఆదివారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా కళా రత్న అవార్డు అందుకున్నారు. కళా రత్న అవార్డు అందుకున్న కొల్లు అంకబాబు గతంలో ఈనాడు ఉదయం స్టాఫ్ రిపోర్టర్‌గా పనిచేశారు. కళారత్న అవార్డు అందుకున్న కొల్లు అంక బాబును మండలంలోని ప్రముఖులు మిత్రులు జర్నలిస్టులు శుభా కాంక్షలు అభినందనలు తెలిపారు.

రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కమిషనర్ రఘునాథ రెడ్డి

విశాలాంధ్ర – బాపట్ల టౌన్ : బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని ముస్లిం సోదర, సోదరీమణులందరికి మునిసిపల్ కమిషనర్ జి.రఘునాధ రెడ్డి సోమ వారం రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.పవిత్రమైన రంజాన్ పర్వ దినం మన అందరిలో సోదర భావం, సమానత్వం, సమైక్యతా స్ఫూర్తిని పెం పొందించి,కొత్త ఉత్సాహాన్ని నింపాలని ఆకాంక్షిస్తూ బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని ముస్లిం సోదర సోదరీమణులందరికీ రంజాన్ పండుగ శుభా కాంక్షలు తెలిపారు.

బాల చెన్నారెడ్డికి దద్దాల నివాళులు

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని మరపగుంట్లలో అనారోగ్యంతో మృతి చెందిన కేలం బాల చెన్నారెడ్డి పార్థివ దేహం వద్ద కనిగిరి వైసీపీ ఇన్‌ఛార్జ్ దద్దాల నారాయణ యాదవ్, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా జడ్పీటిసి సంఘ అధ్యక్షులు వెలిగండ్ల జడ్పీటిసి గుంటక తిరుపతిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గజ్జల వెంకట రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు పొల్లా సుబ్రమణ్యం, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కటికల వెంకట రత్నం, వెంకటేశ్వర్లు, సాంసన్ పాల్గొన్నారు.

కారు అదుపుతప్పి బీభత్సం

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు పట్టణంలో ఓ కారు అదుపుతప్పి బీభత్సం సృష్టించింది. విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో విద్యుత్ స్తంభం విరిగి విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా మారాయి. అప్రమత్తమైన స్థానికులు వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించారు. అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కారు డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నారు. మద్యం మత్తులోనే కారు నడిపినట్లుగా పోలీసులు అనుమాన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరిగాక కారు డ్రైవరు అక్కడి నుంచి వెళ్లేందుకు ప్రయత్నించగా స్థానికులు అడ్డుకున్నారు.

శంకుస్థాపన ఏర్పాట్లను పరిశీలన

విశాలాంధ్ర-పీసీపల్లి : కనిగిరి నియోజకవర్గం పిసిపల్లి మండలంలోని దివాకరపురంలో ఈ నెల రెండవ తేదీ శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి కృషితో మంత్రి నారా లోకేష్ రిలయన్స్ సంస్థల ఎనర్జీ విభాగం అధ్యక్షులు అనంత్ అంబానీ దివాకరపురానికి రానున్న సందర్భంగా కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి ఉదయగిరి టిడిపి సీనియర్ నాయకులు చంద్ర ఉమామహేశ్వరరావు సభా స్థలిలో జరుగుతున్న ఏర్పాట్లను ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి వై పాలెం టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబుతో కలిసి పర్యవేక్షించారు. రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంటు కనిగిరి నియోజకవర్గంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. వీరి వెంట పామూరు మాజీ సర్పంచ్ కావిటి వెంకట సుబ్బయ్య, యరసింగ్ రాయుడు మట్టె రాహుల్, యాదవ్ కనిగిరి నియోజకవర్గం టిడిపి నాయకులు తదితరులు ఉన్నారు.

నేడు పెన్షన్ పంపిణీ

మండల అధ్యక్షులు పోకూరి రవీంద్రబాబు

విశాలాంధ్ర – జరుగుమల్లి : రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జరుగుమల్లి మండలంలోని పైడిపాడు గ్రామంలో సాంఘిక సంక్షేమ శాఖా మాత్యులు డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి సోమవారం పర్యటన చేశారు. పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు తెలుగు యువత, తెలుగు మహిళలు అనుబంధ సంఘాల నాయకులందరూ, పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో తప్పక పాల్గొనవలసిందిగా తెలియజేశారు.

దశ దిన కర్మలో మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : రాజ్యసభ సభ్యులు వై వి సుబ్బారెడ్డి మాతృమూర్తి యర్రం పిచ్చమ్మ దశ దిన ఖర్మ సోమవారం ఒంగోలులోని సాయి ఐటి ఎ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు పాల్గొని పిచ్చమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ వై వి సుబ్బారెడ్డిని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

సమస్య పరిష్కారంతో ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని తూర్పు కట్ట కింద పల్లి ఎస్సీ కాలనీలో డీప్ బోర్ మోటర్ కాలిపోయి నీటికి ఇబ్బందులు పడుతున్న విషయం కనిగిరి సభ్యులు డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి దృష్టికి గ్రామ టిడిపి నాయకులు పాలపర్తి వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు కృష్ణయ్య తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అధికారులు డి బోరుకు నూతన మోటర్ ను ఏర్పాటుచేసి నీటి వసతిని కల్పించడంపై ఎమ్మెల్యే ఉగ్రకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ట్రాన్స్ జెండర్స్ పై వివక్షత విడాలి

విశాలాంధ్ర - కొరిశపాడు : ట్రాన్స్ జెండర్స్ అనేవాళ్లు సమాజంలో అనేక వివక్షతలు ఎదుర్కొంటున్నారని ఇది చాలా బాధాకరమైన విషయమని హెల్ప్ స్వచ్ఛంద సంస్థ మేదరమట్ల టిఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ పేర్కొన్నారు. సోమవారం అంతర్జాతీయ ట్రాన్స్ జెండర్స్ దినోత్సవం పురస్కరించుకుని మేదరమెట్ల హెల్ప్ ప్రధాన కార్యాల యంలో హెల్ప్ స్వచ్ఛంద సంస్థ, ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా హెచ్ఐవి, ఎయిడ్స్ నియం త్రణ సమీకృత వ్యూహం (దిషా) ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది.బివి సాగర్ మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్స్ పట్ల సమాజంలో చిన్న చూపునదని వారు సమాజంలో మనలాగ మనుషులు అని భావన మర్చిపోయి వారి పట్ల వివక్షత చూపిస్తూ ఉంటారన్నారు. ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు ట్రాన్స్ జెండర్స్ అభివృద్ధి కోసం ప్రభుత్వ స్వచ్ఛంద సంస్థలు సహాయ సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్ప్ టి ఐ ప్రోగ్రాం మేనేజర్ డి.సి హెచ్ కోటేశ్వరావు ఎంఈవ టి.అనిల్ కుమార్ ఏఎన్ఎం.జె రాధమ్మ, మార్టూరు, నాగులప్పలపాడు, అద్దంకి, కొరిశపాడు అవుట్ రీచ్ వర్కర్స్ కె.దుర్గా, ఎం.మల్లేశ్వరి, కృష్ణవేణి, సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ఒంగోలు 7వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

ఎ.ఆర్.బి. ఇ.పి.నెం.150/2024
ఇన్ ఎ.ఓ.పి.నెం.1133/2014

మధ్యలో :
మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్., చీరాల బ్రాంచి,
(Formerly Known as M/s. Shriram Transport Finance Company Ltd.)
రిప్రజెంటెడ్ బై ఇట్స్ జి.పి.ఎ. హోల్డర్ జి.చంద్రశేఖర్ - డి.హెచ్.ఆర్

మరియు

తన్నీరు బజారు బాబు, వగైరాలు - జె.డి.ఆర్స్

టు :-
తన్నీరు బజారు బాబు, (1వ జె.డి.ఆర్)
తండ్రి శ్రీను, నివాసం: డోరు నెం.4-96, శాంతినగర్, రాజుపాలెం గ్రామం & పోస్టు, మార్టూరు మండలం, ప్రస్తుతం బాపట్ల జిల్లా.

పై నంబరు ఇ.పి.లో 1వ జె.డి.ఆర్. అయిన మీకు ఎన్ని పర్యాయములు కోర్టుద్వారా రూలు 22 నోటీసులు పంపినను, వాటిని తీసుకొననందున కోర్టువారు మీకు రూలు 22 నోటీసులు జారీచేయు నిమిత్తము తేది: 07.05.2025న వాయిదా వేసి, సదరు వాయిదాను ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున మీరు పై తెలిపిన వాయిదా రోజున ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయముగా గానీ, లేదా న్యాయవాది ద్వారా గానీ, పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచుకొనగలరు. లేని యెడల కోర్టువారు మీకు పరోక్షముగా తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

"కోర్టువారి ఉత్తర్వుల మేరకు"
వాయిదా తేది : 07-05-2025

గుడిపూడి సురేంద్ర, B.Sc., LL.B.,
యం.ప్రమోద్, జె.అనిల్ కుమార్
వాది తరపున న్యాయవాదులు
ఒంగోలు, ప్రకాశం జిల్లా.

ఘనంగా "ఉగాది వేడుకలు"

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో "ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా "వేద పండితులు" వేద ఆశీర్వచనం చేసి ఎమ్మెల్యే "ముత్తుముల అశోక్ రెడ్డి"కి ఉగాది పచ్చడిని అందజేశారు. అనంతరం పండితులు పంచాంగ శ్రవణం చేసారు. ఈ ఉగాది వేడుకల్లో తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటనకు పటిష్ట బందోబస్తు

- విధుల్లో 904 మంది పోలీస్ సిబ్బంది
- బందోబస్తు విధులలో అప్రమత్తంగా ఉండాలి
- విధి నిర్వహణలో నిర్లక్ష్యం వ్యవహరిస్తే ఉపేక్షించం
- జిల్లా ఎస్పీ తూషార్ డూడీ

విశాలాంధ్ర - బాపట్ల : ముఖ్యమంత్రి జిల్లా పర్యటన నిమిత్తం మొత్తం 904 మంది పోలీసులతో పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేసామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు.సోమవారం చిన్నగంజాం మండలం కొత్తగొల్లపాలెం గ్రామంలో బందోబస్తు విధులు నిర్వహించడానికి వచ్చిన పోలీసులకు జిల్లా ఎస్పీ బ్రీఫింగ్ నిర్వహించారు.బందోబస్తు విధులను సెక్టార్ల వారీగా విభజించారు.మ్యాప్ను చూపుతూ సంబంధిత సెక్టార్లలో పోలీస్ అధికారులు సిబ్బంది నిర్వహించవలసిన విధులు గురించి దిశ నిర్దేశం చేశారు. అనంతరం పోలీస్ అధికారులను సిబ్బం దిని సెక్టార్ల వారీగా వారికి కేటాయించిన ప్రదేశాలలో వెళ్ళమని తెలిపి స్వయంగా సీఎం కాన్వాయ్ ట్రయల్ రన్ నిర్వహించి పూర్తిస్థాయి భద్రతా ఏర్పాట్లను ఎస్పీ పరిశీలించారు. ఎస్పీ మాట్లాడుతూ పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేసేం దుకు మంగళవారం ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు చిన్నగంజాం మండలం పెద గంజాం పంచాయతీ పరిధిలోని కొత్త గొల్లపాలెం గ్రామంకు విచ్చేయను న్నారని తెలిపారు. ముఖ్య మంత్రి జిల్లా పర్యటన సందర్భంగా మొత్తం 904 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీరిలో ఒకరు అడిషనల్ ఎస్పీ, ఏడుగురు డిఎస్పీలు,27 మంది సిఐలు,67 మంది ఎస్సైలు ఉన్నారన్నారు. మొత్తం బందోబస్తును 11 సెక్టర్లుగా విభజించడం జరిగిందన్నారు. బందోబస్తు విధులు పాల్గొనే పోలీస్ అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన ప్రదేశాలలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ సమర్ధవంతంగా విధులు నిర్వహించాలన్నారు. సమయ పాలన పాటిస్తూ నిర్దేశించిన సమయానికి విధులకు హాజరుగా ఉండాలన్నారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించి సీఎం పర్యటన విజయవంతం చేయాలని సూచించారు. బందోబస్తు విధులకు హాజరైన పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఏవైనా సమస్యలు, ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. విధులలో అలసత్వం వహిస్తే ఉపేక్షించబోమని శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, బాపట్ల, చీరాల, రేపల్లె, సీసీఎస్ డిఎస్పీలు రామాం జనేయులు, మోయిన్, శ్రీనివాసరావు, జగదీష్ నాయక్లు, ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాలో ఈద్గా, మసీదుల వద్ద పటిష్ట బందోబస్తు

విశాలాంధ్ర - బాపట్ల : రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదర, సోదరీ మణులు అత్యంత పవిత్రంగా జరుపుకుంటారు.రంజాన్ పర్వదినం పురస్కరించుకుని సోమవారం ముస్లింలు ప్రార్ధనలు నిర్వహిస్తున్న ఈద్గా, మసీదుల వద్ద జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.ముస్లిం సోదరుల ప్రార్ధనలకు ఎలాంటి ఆటంకాలు, అవాంతరాలు జరుగకుండా, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు చేపట్టామన్నారు.వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా ట్రాఫిక్ క్రమబద్దీకరణ చర్యలు చేపట్టామన్నారు. కుల మతాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఎవరైనా సందేశాలు, వదంతులు వ్యాప్తి చేస్తే ఇటువంటి వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు సోషల్ మీడియాపై నిఘా ఉంచామన్నారు.

వ్యక్తి మృతి కేసు నమోదు

విశాలాంధ్ర - బల్లికురవ : మండల పరిధిలోని గ్రానైట్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది.పోలీసుల వివరాల మేరకు ఒరిస్సా రాష్ట్రానికి చెందిన జోగేంద్ర మహంత 47 సంవత్సరాలు ఉప్పు మాగులూరు పంచాయతీ పరిధిలో ఉన్న చందన గ్రానైట్ ఫ్యాక్టరీలో పనిచేస్తూ జీవిస్తూ ఉంటాడు.ఆదివారం రాత్రి మద్యం ఎక్కువగా సేవించి పడుకున్నాడు. తెల్లవారు బంధువులు చూసేసరికి మృతి చెందాడు. మృతుని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై జీవి చౌదరి మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు.మార్టూరు ప్రభుత్వ వైద్యశాలలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

కావూరికి శుభాకాంక్షలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాస్ రెడ్డిని జనసేనపార్టీ బాపట్ల టౌన్ సీనియర్ నాయకులు కారుమూరి అంజనేష్ అఖండ పార్టీ నాయకులుతో ఘనంగా సన్మానించారు. బాపట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్గా నియమితులైన కావూరి శ్రీనివాస్ రెడ్డిని జనసేన ఉమ్మడి జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి,జనసేన నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్,సైనా రాంబాబు తిరుమలశెట్టి సాగర్,కామిశెట్టి సాయి,పెద్ది నాగు,దాసరి వినోద్, జనసేన నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : పవిత్ర రంజాన్ పర్వదిన వేడుకలను సోమవారం ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పిట్టలవానిపాలెం మండలంలోని చందోలు ఈద్గా మైదానం ప్రాంగణంలో ముస్లిం సోదరులు ఉదయం 9 గంటలకే చేరుకొని ప్రత్యేక నమాజ్ ప్రార్ధనలు చేశారు.ముస్లిం మత పెద్దలు రంజాన్ విశిష్టతను వివరించారు.రంజాన్ మాసపు ఉపవాస దీక్షల ప్రార్ధనలకు చివరి అంకమే ఈద్- ఉల్-ఫితార్ అని అన్నారు.సోదర భావం, సమానత్వం, సమైక్యత ప్రతి ఒక్కరిలో ఉండాలని వారు చెప్పారు.నమాజ్ అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కుల,మత తారతమ్యాలు లేకుండా స్నేహితులు,ఇతరులు ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ తెలుపుకున్నారు.

అమ్మవారి ఆలయంలో పంచాంగ శ్రవణం

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : మండలంలోని చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీబగలాముఖి అమ్మవారి ఆలయంలో విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా అమ్మవారికి విశ్వనాయకిగా అలంకారం జరిపించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తుల చేత జరిపించారు. ప్రవచనానికి విచ్చేసిన పెనుమర్తి గౌతమ్ కుమార్ శర్మ వారిచే పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అనేక మంది భక్తజనులు హాజరై అమ్మవారి సన్నిధిలో పంచాంగ శ్రవణం విన్నారు.పంచాంగ పుస్తక దాతలకు వేద ఆశీర్వచనము జరిపించి అమ్మవారి జ్ఞాపకతో సత్కరించి వేద పండితులు శ్రీరామ శర్మ గౌతమ శర్మలను దేవస్థానం తరపున సత్కరించి వచ్చిన భక్తులకు పంచాంగము,లడ్డు ప్రసాదము,అన్న ప్రసాదములు వితరణ చేయటం జరిగిందని ఆలయ కార్యనిర్వహణాధికారి జి.నరసింహమూర్తి ఆదివారం తెలిపారు.